ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

12.08.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి, అవాస్తవాలని ఆదానీ గ్రూప్ ప్రకటించింది.
2. ఈరోజు ప్రపంచ ఏనుగుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఏనుగులు మన దేశ చరిత్ర, సంస్కృతితో ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. బిహార్ లోని జహ్నాబాద్ లో వనావర్ వద్ద సిద్ధేశ్వరనాథ్ ఆలయంలో తొక్కిసలాట జరిగి ఏడుగురు భక్తులు చనిపోగా, మరికొందరికి గాయాలయ్యాయి.
4. 33వ ఒలింపిక్ క్రీడలు ఈరోజు పారిస్ లో ముగిశాయి.

**Hindenburg – reaction :** హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి, అవాస్తవాలని ఆదానీ గ్రూప్ ప్రకటించింది. వాస్తవాలను వక్రీకరించి హిండెన్ బర్గ్ షార్ట్ సెల్లర్ ముందస్తు నిర్ణయానికి వచ్చిందని ఆదానీ గ్రూప్ తెలిపింది. హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలను ఆదానీ గ్రూప్ తోసిపుచ్చింది. ప్రచారంలో ఉన్న ఆరోపణలన్నీ నిరాధారమైన ఆరోపణలేనని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించింది. కాగా హిండెన్ బర్గ్ తమకు వ్యతిరేకంగా ఆరోపణలు చేయడాన్ని సెబీ చైర్ పర్సన్ మాధాబి పురి బచ్, ఆమె భర్త ధావల్ బచ్ లు తీవ్రంగా ఖండించారు. తమ వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కల్గించడం కోసమే హిండెన్ బర్గ్ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని వారు అన్నారు. గత నెల హిండెన్ బర్గ్ షార్ట్ సెల్లర్ కు ఎన్ఫోర్స్ మెంట్, షోకాజ్ నోటీసులు ఇవ్వడం వల్లనే ఆ సంస్థ ఆరోపణలు చేస్తోందని అన్నారు. కాగా మార్కెట్ ఎకోసిస్టమ్ లో అపనమ్మకం కలిగేలా హిండెన్ బర్గ్ వ్యవహరిస్తోందని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా(AMFI) తెలిపింది. మాదాబి బచ్ చేసిన మంచి పనులను మరుగుపరిచేలా హిండెన్ బర్గ్ ప్రయత్నిస్తోందని, ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఆటంకాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని AMFI ఆరోపించింది. ప్రస్తుత సెబీ చైర్ పర్సన్ నాయకత్వంలోనే కొంతకాలంగా స్థానిక, అంతర్జాతీయ పెట్టుబడుదారులకు నమ్మకం కలిగించేలా సక్రమంగా నడిచే నమ్మకమైన మార్కెట్ ఏర్పడిందని తెలిపింది. **(NSD)**

**BIHAR-TEMPLE STAMPEDE :** బిహార్ లోని జహ్నాబాద్ లో వనావర్ వద్ద సిద్ధేశ్వరనాథ్ ఆలయంలో తొక్కిసలాట జరిగి ఏడుగురు భక్తులు చనిపోయారు. మరో 12 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. జిల్లా పాలనా యంత్రాంగం సంఘటన స్థలానికి చేరుకుని సహాయ రక్షణ పనులు చేపట్టింది. ఈరోజు సవాన్ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు గతరాత్రి పర్వతంపై ఉన్న సిద్ధేశ్వరనాథ్ ఆలయానికి వెళ్లగా.. అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఈ తొక్కిసలాట జరిగిందని జిల్లా మేజిస్ట్రేట్ అలంకృత పాండే తెలిపారు. కాగా ఈ దుర్ఘటన జరగడం దురదృష్టకరమని స్థానిక ఎంపీ సురేంద్ర ప్రసాద్ యాదవ్ తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. **(NSD)**

**PM-ELEPHANT :** ఈరోజు ప్రపంచ ఏనుగుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఏనుగులు మన దేశ చరిత్ర, సంస్కృతితో మూడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక సామాజిక వేదిక పోస్టులో తెలిపారు. ఏనుగుల సంరక్షణ కోసం విస్తృత స్థాయిలో సమాజం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఏనుగులు జీవించగలిగే వాతావరణం కలిగిన అవాసాల కోసం ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. గత కొనేళ్లుగా మన దేశంలో ఏనుగుల సంఖ్య పెరగడం పట్ల మోదీ సంతోషం వ్యక్తం చేశారు. **(NSD)**

**Rwanda president** : రువాండా అధ్యక్షుడు పాల్ కగామే 99 శాతం ఓటింగ్ తో 4వ సారి అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన చేత చీఫ్ జస్టిస్ ఫాస్టిన్ టెజీల్యాయో ప్రమాణం స్వీకారం చేయించారు. జాతీయ సమైక్యత, సారభౌమత్వం, శాంతిని కాపాడుతానని కగామే ప్రమాణం చేశారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. తనను అధ్యకుడిగా ఎన్నుకున్న పౌరులకు ధన్యవాదాలు తెలిపారు. మరోపక్క ఎన్నికల ఫలితాలను హక్కుల కార్యకర్తలు విమర్శిస్తున్నారు. దేశంలో న్యాయ ప్రక్రియ కొరవడిందని ఆరోపిస్తున్నారు. ఎన్నికల బరిలో ఉన్న మొత్తం 8 మంది అభ్యర్థుల్లో ఇద్దరికి పోటీ పడే అవకాశం లభించడం, అప్రజాస్వామికమని విమర్శించారు. **(NSD)**

**ECI - HARYANA VISIT :** త్వరలో హర్యానా శాసనసభకు ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను సమీక్షించేందుకు భారత ఎన్నికల సంఘు బృందం ఈరోజు నుంచి రెండు రోజుల పాటు హర్యానాలో పర్యటించనుంది. ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ తో పాటు ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుక్ భీర్ సింగ్ సంధూ, ఇతర ఎన్నికల సంఘం అధికారులు వివిధ సమావేశాల్లో పాల్గొంటారు. ఈరోజు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా ఎన్నికల అధికారులు, సీనియర్ అధికారులతో

ఎన్నికల సంఘం.. ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం నిర్వహిస్తుందని హర్యానా ఎన్నికల ప్రధాన అధికారి పంకజ్ అగర్వాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిఘాను పెంచి పర్యవేక్షించేందుకు రేపు ఎన్ఫోర్స్ మెంట్ ఏజెన్సీలకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను జారీ చేస్తుందని తెలిపారు. కాగా ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డీజీపీ, ఇతర పరిపాలన కార్యదర్శులతో సీనియర్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తుంది. **(NSD)**

**VC - SHAURYA (OLYMPICS CLOSING):** 33వ ఒలింపిక్ క్రీడలు ఈరోజు పారిస్ లో ముగిశాయి. ఫ్రాన్స్ జాతీయ స్టేడియం స్టేడ్ డీ ఫ్రాన్స్ లో కన్నులపండువగా జరిగిన ముగింపు కార్యక్రమంలో 2024 పారిస్ ఒలింపిక్ క్రీడల అధ్యక్షుడు టోని ఇస్తాంగుట్ ప్రసంగిస్తూ... ఈ క్రీడలను విజయవంతం చేసినందుకు అందరూ అథ్లెట్లు, 45 వేల మంది స్వచ్ఛంద కార్యకర్తలు, నిర్వాహకులు, అతిథులు, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రీడలు విజయవంతం అయ్యాయని.. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ బాక తెలిపారు. ఒలింపిక్ జ్యోతిని లాస్ ఏంజెల్స్ మేయర్ కరేన్ బాస్ కు అందించారు. నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఒలింపిక్ క్రీడల 34వ విడత పోటీలు అమెరికాలోని లాస్ ఏంజెల్స్ లో జరుగుతాయి. కాగా ప్రఖ్యాత హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్ ఒలింపిక్ జ్యోతిని పట్టుకుని ప్రముఖ ప్రదర్శనకారులు వెంటరాగా మోటార్ సైకిల్ పై స్టేడియం నుంచి బయటకు వచ్చారు. మన దేశం తరఫున పతక దారులుగా అథ్లెట్లు మనూభాకర్, పీఆర్ శ్రీజేష్ వ్యవహరించారు. ఈ క్రీడల్లో మన దేశం ఒక రజతం, 5 కాంస్య పతకాలు సాధించింది. కాగా పతకాల పట్టికలో అమెరికా 40 బంగారు, 44 రజతం, 42 కాంస్య పతకాలతో మొత్తం 126 పతకాలు సాధించి అగ్రస్థానంలో నిలించింది. 8 క్రీడల్లో ఏడుసార్లు ఆ దేశం అగ్రస్థానంలో నిలిచింది. చైనా 40 స్వర్ణ పతకాలతో కలిపి మొత్తం 91 పతకాలు సాధించి 2వ స్థానంలో నిలిచింది. జపాన్ 20 స్వర్ణ పతకాలతో 45 పతకాలను సాధించి 3వ స్థానంలో నిల్వగా.. ఆస్ట్రేలియా 18 స్వర్ణ పతకాలతో కలిపి 53 పతకాలు సాధించి 4వ స్థానంలో నిలిచింది. **(NSD)**

**IOA-DEFENDS PARDIWALA :** 2024-పారిస్ ఒలింపిక్ క్రీడల్లో 50 కీలోల కుస్తీ ఫైనల్ కు వినేశ్ ఫోగాట్ ను అనర్హురాలిగా ప్రకటించడానికి భారత ఒలింపిక్ అసోసియేషన్ మెడికల్ బృందానికి బాధ్యత లేదని IOA అధ్యకురాలు పీటీ ఉషా ప్రకటించారు. వినేశ్ ఫోగాట్ ను అనర్హురాలిగా ప్రకటించడానికి భారత కంటిన్ జెంట్ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ ధీన్షా పార్థివాలాకు బాధ్యత లేదని నిన్న ఒక ప్రకటనలో IOA పేర్కొంది. బాక్సింగ్, కుస్తీ జుడో వంటి పోరాట పోటీల్లో నిర్ధారిత అర్హత బరువును నిర్వహించుకునే బాధ్యత ఆయా

అథ్లెట్లపైన, వారి వ్యక్తిగత కోచింగ్ బృందంపై ఉంటుందని పేర్కొంది. పోటీల సమయంలో గాయాల నుంచి కోలుకోవడానికి వైద్యం అందించడంలోనే డాక్టర్ ధీన్షా పార్థివాలాకు ప్రధానపాత్ర ఉందని పీటీ ఉషా ఆ ప్రకటనలో పేర్కొంది. కాగా వినేశ్ ఫోగాట్ 50 కిలోల కుస్తీ విభాగంలో పరిమిత బరువుకు మించి ఉన్నందున ఫైనల్ కు అనర్హురాలిగా ప్రకటించారు. తర్వాత వినేశ్ ఫోగాట్ 50 కిలోల విభాగంలో తనను సహ రజత పతక విజేతగా ప్రకటించాలని ఒలింపిక్ క్రీడల అర్బిట్రేషన్ కోర్టుకు విన్నవించుకున్నారు. తుదినిర్ణయం రేపు ప్రకటించనున్నారు. **(NSD)**

**WOMEN'S KABADDI LEAGUE :** వచ్చే నెల తొలి ప్రపంచ మహిళల కబడ్డీ లీగ్ హర్యానాలో ప్రారంభమవుతుంది. దీనిని ప్రపంచ ప్రవాసీ మహిళల కబడ్డీ లీగ్ గా అధికారికంగా పిలుస్తారు. ఈ టోర్నమెంట్ లో 15 దేశాలకు చెందిన మహిళా అథ్లెట్స్ పాల్గొంటారు. ఈ టోర్నమెంట్ ద్వారా కబడ్డీకి అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుందని భావిస్తున్నారు. 2036లో ఒలింపిక్స్ కు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో... అందులో ఈ ఆటను చేర్చడానికి ఈ టోర్నమెంట్ దోహదం చేసే అవకాశం ఉంది. ఈ కబడ్డీ లీగ్ ను వరల్డ్ కబడ్డీ సమాఖ్యతో కలిసి హోలీస్టిక్ ఇంటర్నేషనల్ ప్రవాసీ క్రీడల సంఘం( HIPSA) నిర్వహిస్తుంది. కాగా ఇటీవలే హర్యానా ప్రభుత్వం- హిప్సాల మధ్య ఒక అవగాహన ఒప్పందం కూడా కుదిరింది. ఒలింపిక్స్ లో కబడ్డీని చేర్చాలన్న వాదనకు క్రీడాశాఖ మాజీమంత్రి కిరణ్ రిజుజు మద్దతు పలికారు. **(NSD)**

**IMD-WEATHER :** తూర్పు రాజస్థాన్, మేఘాలయ, అస్సాం, బిహార్ రాష్ట్రాల్లో ఈరోజు అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కాగా కేరళ, మహే, తమిళనాడు, ఉత్తర కర్ణాటక మారుమూల ప్రాంతాల్లో వచ్చే 4 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయి, అలాగే తూర్పు ఆగ్నేయ భారతంలో, పశ్చిమ హిమాలయ ప్రాంతం, తదితర చోట్ల కూడా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. **(NSD)**

**PM - MANN KI BAAT :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను దేశ, విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈ నెల 25వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. ఇది 113వ ఎపిసోడ్ కాగా ప్రజలు తమ ఆలోచనలు, సలహాలను టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-7800 కాల్ చేసి రికార్డ్ చేయవచ్చు. అదేవిధంగా ఆన్ లైన్ లో నరేంద్ర మోదీ యాప్ మైగౌవ్ ఓపెన్ ఫారమ్ ద్వారా రానున్న మన్ కీ బాత్ కోసం ఈ నెల 23 వరకు తమ అభిప్రాయాలు పంచుకోవచ్చు. **(NSD)**

**KAVITHA CASE TODAY :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తీహార్ జైలులో జ్యుడిషియల్ రిమాండ్ లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు విచారించనుంది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. కల్వకుంట్ల కవితను ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మార్చి 15న, కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

**PM - MANN KI BAAT :** Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashwani on 25th of this month. It will be the 113$^{th}$ episode of the monthly radio programme. People can submit their ideas and suggestions for the upcoming programme through the toll free number 1800-11-7800. People can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. All suggestion for the upcoming episode will be accepted till 23rd of this month. The Mann Ki Baat programme will be broadcast on the entire network of Akashwani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**HINDENBURG – REACTION :** The Adani Group has described the Hindenburg's allegations as malicious, mischievous and manipulative selections of publicly available information. In a stock exchange filing, Adani group said that the US short-seller's latest report is devised to arrive at predetermined conclusions for personal profiteering with wanton disregard for facts and the law. Adani Group said, it completely rejects these allegations which are a recycling of discredited claims that have been thoroughly investigated, proven to be baseless and already dismissed by the Supreme Court. SEBI Chairperson Madhabi Puri Buch and her husband Dhaval Buch strongly denied the allegations levelled by Hindenburg against them. They described the allegations as a character assassination attempt because an enforcement action and show cause notice was issued to the US-based short seller last month. Association of Mutual Funds in India (AMFI) said Hindenburg is trying to create a trust deficit in the market ecosystem and undermine the good work done by Madhabi Buch. In a statement, AMFI said, the US short-seller is trying to create unnecessary hurdles in the path of the world's fastest-growing economy. The industry body said that Hindenburg's claims lack context and understanding of the Indian regulatory environment and seek to malign the hard-earned achievements of our nation. AMFI said, over a period, the regulator has created a well-functioning market trusted by both local and global investors with several measures taken under the current leadership of SEBI Chairperson. Senior lawyer Mahesh Jethmalani slammed Hindenburg's latest claims as "pathetic damp squib". Mr Jethmalani said, the move is aimed at destabilising India's stock markets. Former union minister Rajeev Chandrasekhar said that a global attempt is being made to destabilise Indian economy. Former Infosys CEO Mohandas Pai said the allegations against the SEBI chief are rubbish and a character assassination by a Vulture Fund. Senior BJP leader Sudhanshu Trivedi too called the Hindenburg report a conspiracy to create imbalance in India.Executive Director with International Monetary Fund KV Subramanian vouched for the unimpeachable integrity of Madhabi Buch and said the report lacked intellectual rigour.

**WOMEN'S KABADDI LEAGUE :** The first ever Global Women’s Kabaddi League will commence next month in Haryana. Officially named the Global Pravasi Women’s Kabaddi League (GPKL), this

groundbreaking tournament will feature female athletes from over 15 countries. The event represents a significant advancement in promoting Kabaddi internationally, supporting efforts to include the sport in the Olympic Games, and bolstering India's bid to host the 2036 Olympics. Organized by the Holistic International Pravasi Sports Association (HIPSA) in partnership with World Kabaddi, the League's launch will take place in Haryana. A Memorandum of Understanding (MoU) was recently signed between HIPSA and the Government of Haryana to facilitate this initiative. The League aims to advance the global development of women's kabaddi. The GPKL will showcase teams from a diverse range of countries, including England, Poland, Argentina, Canada, and Italy, with athletes from these nations expressing keen interest in participating. Former Indian Sports Minister Kiren Rijiju has supported the push for kabaddi's inclusion in the Olympics. As India pursues its goal of hosting the 2036 Olympic Games, the inclusion of kabaddi would be a significant achievement. The International Olympic Committee (IOC) has a Future Host Commission (FHC) dedicated to handling such matters. The Indian Olympic Association (IOA), as the National Olympic Committee for India, has engaged in discussions with the FHC, as noted by Union Minister for Youth Affairs and Sports, Dr. Mansukh Mandaviya, in a written response to the Lok Sabha in July 2024.

**ECI - HARYANA VISIT :** Election Commission of India (ECI) team will be on a two-day visit to Haryana starting today to review preparations for upcoming assembly polls. Chief Election Commissioner Rajiv Kumar, along with Election Commissioners Gyanesh Kumar and Sukhbir Singh Sandhu, and other officers of the Commission, will hold various meetings. Haryana Chief Electoral Officer, Pankaj Agarwal said that today the Commission will review election preparations in a meeting with representatives of political parties, district election officers, and senior officers of Haryana. He said that tomorrow, the Commission will give guidelines to enforcement agencies to enhance monitoring and vigilance across the state. Besides this, the Commission will hold crucial meetings with the Chief Secretary, Director General of Police, other Administrative Secretaries, and senior police officers to review other arrangements.

**IMD-WEATHER :** The India Meteorological Department (IMD) has forecast very heavy rainfall in isolated places over East Rajasthan, Assam, Meghalaya and Bihar today. The weatherman estimated isolated heavy rainfall over Kerala, Mahe, Tamil Nadu and North Interior Karnataka during the next four days. The IMD has predicted, fairly widespread to widespread light to moderate rainfall over the Western Himalayan Region, East and Northeast India and scattered to fairly widespread rainfall over the plains of Northwest India and South Peninsular India during the week.

**RWANDA PRESIDENT :** Rwanda's President Paul Kagame was sworn in for his fourth term after securing over 99 percent of the vote. The oath of office was administered by Chief Justice Faustin Ntezilyayo, during which Kagame pledged to uphold peace, national sovereignty, and national unity. In a post on X, the President expressed his gratitude to the citizens for their support. However, Rights activists have criticized the election outcome, arguing that it highlights the lack of democratic processes in the country. Only two out of eight candidates were allowed to run in the presidential race, and those who criticised Kagame were barred from participating.

**PM-ELEPHANT :** Prime Minister Narendra Modi has appreciated a wide range of community efforts to protect elephants on the occasion of World Elephant Day. In a social media post, the Prime Minister said that elephants are linked to our culture and history. He has reiterated commitment to provide everything possible to ensure elephants get a conducive habitat where they can thrive. Mr Modi has expressed appreciation for the rise in elephant numbers over the years.

**BIHAR-TEMPLE STAMPEDE :** In Bihar, seven devotees have died in a stampede at the Siddheshwarnath temple in Vanawar, Jehanabad. More than twelve people have been injured in the

incident. District Magistrate Alankrita Pandey said that five women and two men have lost their lives in this stampede. The district administration team has reached the spot and started relief and rescue work. Our correspondent has told that due to Sawan Monday, a large number of devotees had reached the mountain to visit Siddheshwarnath. This accident happened due to a stampede near the temple at 12 o'clock midnight.Our correspondent reports that, due to Sawan Monday, a large number of devotees had gathered at the mountain to visit Siddheshwarnath Temple. The stampede, which occurred near the temple at midnight, led to the incident. Local MP Surendra Prasad Yadav has called this incident unfortunate. He said that action will be taken against the culprits.

**IOA-DEFENDS PARDIWALA :** The Indian Olympic Association (IOA) president, PT Usha defends IOA medical team over Vinesh Phogat's disqualification. She said that the Chief Medical Officer of Indian contingent , Dr Dinshaw Pardiwala should not be held responsible for the disqualification of Indian wrestler Vinesh Phogat from the women's 50 kg final at the Paris Olympics. The IOA in a statement, yesterday, emphasized that the responsibility of weight management in combat sports like wrestling, boxing, and judo lies with each athlete and their personal coaching team. The IOA clarified that Dr Dinshaw Pardiwala's primary role was to assist in the recovery and injury management of athletes during and after their competitions. Earlier, Vinesh Phogat was disqualified right before the finals after exceeding the weight limit of her 50 kg wrestling category. Later, she appealed against her Olympic disqualification with Court of Arbitration for Sport and demanded a joint silver medal in the 50kg weight category. The final verdict is likely to be announced tomorrow. <><><>

**VC - SHAURYA (OLYMPICS CLOSING) :** The 33rd Olympics came to an end today at Paris through a glittering closing ceremony at France's national stadium, Stade de France. In his speech, Paris 2024 president Tony Estanguet thanked all the athletes, the about 45000 volunteers, organisers, guests and Parisians who made these Games possible. International Olympic committee president Thomas Bach called the Games a success. The Olympic flag was duly handed over to Karen Bass, the mayor of Los Angeles. The American city will host the 44th edition of the quadrennial Games. Renowned Hollywood actor Tom Cruise was seen emerging from the stadium with the Olympic flag in a motorcycle among other notable performances. The flag bearers for India at the event were Manu Bhaker and PR Sreejesh. India performed creditably at these Games despite not winning a gold, landing five bronze and one silver for a total tally of six. There were many near misses and fourth place finishes by the nation's athletes as they fought for a podium place against the best in the world. The Games provided many iconic moments on the field as many world records toppled and the United States of America once again topped the medals table scraping past China on the final day with 40 gold, 44 silver, 42 bronze and a total of 126 medals. They have topped the table for seven times in eight Games. China won the same number of gold medals but managed 27 silver and 24 bronze for a total tally of 91 medals. Japan, Australia and France finished third, fourth and fifth respectively. India were placed 71st. French swimmer Leon Marchand was the most successful male athlete at these Games, becoming the first French sportsperson to win four gold medals along with one bronze win. American swimmer Torri Huske was the most decorated female Olympian at Paris with three gold and two silver wins. Now the focus shifts to Los Angeles where sporting greats will converge in four years' time, and India will look to build on the medal wins in Tokyo and Paris to reach greater heights.